


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 05 | జూన్ | 2026 | పేజీలు: 08




# చెట్లను నరికింది.. ఆ ముగ్గురే!

## ఉదయగిరి విల్లాస్ ముగ్గురు సభ్యులు శివ, విజయ్, ప్రవీణ్ భారీగా చెట్ల నరికివేత



- నిబంధనలకు విరుద్ధంగా చెట్ల నరికివేత
- చెట్లను నరికిన ఈ ముగ్గురిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారా?
- పట్టించుకోని అధికారులు
- పట్టణ ప్రజల ఆగ్రహం
- అధికారుల పర్యవేక్షణ కరువు

**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :** చెట్లు ఉంటే క్షేమమని, చెట్లను పెంచాలని ప్రభుత్వాలు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, గ్రామ పంచాయతీతో పాటు పట్టణ ..మిగతా 2లో





# ఆహ్లాదం...లక్నవరం

- పర్యాటకులకు చక్కటి అనుభూతి
- భద్రతకు పటిష్ట చర్యలు
- మౌలిక వసతుల కల్పన
- లక్నవరం సరస్సును సందర్శించిన జిల్లా కలెక్టర్ హేమంత్





**ములుగు, అక్షిత న్యూస్ :** గోవిందరావుపేట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం లక్నవరం సరస్సును జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గురువారం సందర్శించారు. సరస్సు పరిసర ప్రాంతాల్లో పర్యాటకులకు ..మిగతా 2లో



# ఆర్టీసీ ఎండికి సమస్యల తోరణం

## రవాణా సదుపాయాలు మెరుగుపర్చాలి

## నాగిరెడ్డికి లక్ష్మారెడ్డి వినతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగు పర్చాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డికి సమర్పించిన వినతిపత్రంలో కోరారు. గురువారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపో, బస్టాండ్ సందర్శించిన తెలంగాణ ఆర్టీసీ ఎండిని మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలను సందర్శించి సమస్యలను వివరించారు. అనంతరం మిర్యాలగూడ నియోజకవర్గ ..మిగతా 2లో

# ప్రతిష్టాత్మకంగా బడి బాట

- బడుల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్, అక్షిత బ్యూరో:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో విద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం మెరుగైన విద్యా ప్రమాణాల లక్ష్యంగా ముందుకు పోతూ బడి బాట సమర్థవంతంగా ..మిగతా 2లో

## ఆర్టీసీ ఎండికి సమస్యల తోరణం



**మొదటి పేజీ తరువాయి...**

పరిధిలోని పలు గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయా రూట్లలో ఉదయం, సాయంత్రం బస్సు సర్వీసులు ఏర్పాటు చేయవలసిందిగా మాడుగులపల్లి మండలంలో మిర్యాలగూడ నుంచి కుక్కడం-తోపుచర్ల-ఇసుకబావిగూడెం-పుచ్చకాయలగూడెం- బొమ్మకల్-భీమనపల్లి- కల్వలపాలెం-పాములపాడు- సూర్యాపేట రూట్‌లో ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. వేములపల్లి మండలంలో వేములపల్లి నుంచిఅన్నపరెడ్డిగూడెం-గోగువారిగూడెం రూట్‌లో ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రస్తుతం వేములపల్లి-సల్కనూరు అడ్డరోడ్డు వరకు నడుస్తున్న బస్సును మంగాపురం వరకు పొడిగించాలన్నారు.

అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ ప్రాంతం గతంలో, ప్రస్తుతం ప్రభుత్వ పలు పైలట్ ప్రాజెక్టులకు ఎంపికైనప్పటికీ సరైన రవాణా సౌకర్యం లేదన్నారు. మిర్యాలగూడ మండలానికి సంబంధించి మిర్యాలగూడ- యాద్గారుపల్లి-కాల్వపల్లి- ఉట్లపల్లి-తక్కెళ్లపాడు -- తడకమళ్ళ-కామేపల్లి వరకు, మిర్యాలగూడ-రుద్రారం-లక్ష్మీపురం-ఎర్రకాలువ- కేశవపురం-రామోజీ తండా వరకు, మిర్యాలగూడ- అవంతిపురం-ఆలగడప- రాయలపాలెం-ముల్కలకాల్వ- జాల్బాయితండా వరకు, మిర్యాలగూడ-జప్తి వీరప్పగూడెం-జటావత్ తండా- అల్వాల్‌పాడు - బొర్రాయపాలెం-అన్నారం వరకు ఉదయం సాయంత్రం బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు. దామరచర్ల మండలంలో దామరచర్ల-బొత్తలపాలెం- కల్లేపల్లి -గాంధీనగర్, తిమ్మాపురం-తూర్పు తండా, బడాయిగడ్డ-రాగడప వరకు, దామచర్ల-గణేష్‌పాడు వరకు, దామచర్ల, నునావత్ తండా, సాత్తండ, తెట్టేకుంట- మంగళదుబ్బతండా వరకు ఉదయం, సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా వేలాది మంది గ్రామీణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకొని ఆయా రూట్లలో ఉదయం, సాయంత్రం బస్సు సర్వీసులు ప్రారంభించవలసిందిగా కోరుతూ లెటర్ అందజేశారు. మిర్యాలగూడ బస్టాండ్ ను డిజిటల్ బస్టాండ్ గా ఆధునికరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎండీ పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ కె. జాన్ రెడ్డి, డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి , ఆర్టీసీ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆహ్లాదం...లక్నవరం



**మొదటి పేజీ తరువాయి...**

అందిస్తున్న సౌకర్యాలు, నిర్వహణ తీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లక్నవరం ఉయ్యాల వంతెన, పర్యాటకుల కోసం ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, పరిశుభ్రత నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే బోటింగ్ కార్యకలాపాల భద్రతా ప్రమాణాలను తనిఖీ చేసి పర్యాటకుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. పర్యాటక ప్రాంతంలో పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా సందర్శకులకు మరింత ఆహ్లాదకరమైన అనుభూతి కలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. లక్నవరం సరస్సుకు వచ్చే పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పటిష్ఠంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# చెట్లను నరికింది.. ఆ ముగ్గురే!



**మొదటి పేజీ తరువాయి...**

ప్రాంతాలకు అటవీ శాఖ అధికారులు మొక్కలు నాటుతుంటారు. మొక్కలు వృక్షాలుగా మారి, వృక్షాలను తొలగిస్తున్న అధికారులు పర్యవేక్షణ కరువై వృక్షాలను నరికి వేసిన పట్టించుకున్న పాపాన పోలేరు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఉదయగిరి విల్లాస్ ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న కొన్ని టేకు, మామిడి, అల్లనేరేడు చెట్లను ఉదయగిరి విల్లాస్ కు చెందిన విల్లా నంబర్ 29 శివ, విల్లా నంబర్ 19 విజయ్, విల్లా నంబర్ 35 ప్రవీణ్ లు గత కొన్ని రోజుల క్రితం నరికివేశారు. అటవి శాఖ అధికారులు ఇప్పటివరకు పర్యవేక్షణ చేయక, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వారి విధుల నిర్వహణకు ఇది నిదర్శనంగా మారింది. ఉన్నతాధికారులు స్పందించి మొక్కలను తొలగించకుండా స్థానిక సిబ్బందితో అవగాహన కల్పిస్తూ,స్థానిక అధికారులను పర్యవేక్షిస్తూ, మొక్కలను చెట్లను పరిరక్షించాలని పట్టణవాసులు కోరుతున్నారు. అనుమతులు లేకుండా చెట్లు నరికి వేసిన వ్యక్తితో పాటు, విద్యుత్ శాఖ, (జిహెచ్ఎంసి) చెట్ల నరికివేత కు కారణమైన అందరిపై వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తెలంగాణకు హరితహారం ద్వారా పచ్చదనం పెంపుకు ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని చెట్ల నరికివేతను నివారించిందని, తప్పనిసరి అయితే మాత్రం చట్ట ప్రకారం అనుమతులు పొందిన తర్వాతే చెట్ల తొలగింపును చేపట్టాలని అటవీ సంరక్షణ శాఖ తెలుపుతోంది.

**అనుమతులు లేకుండా చెట్లు కొట్టేశారు..**

ఎలాంటి అనుమతులు లేకుండా భారీ ఎత్తున చెట్లు కొట్టేసిన ఉదయగిరి విల్లాస్ కు శివ, విజయ్, ప్రవీణ్ లపై అటవీశాఖ అధికారులు జరిమానా విధించాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఉదయగిరి విల్లాస్ లో నివాసముంటున్న ఈ ముగ్గురు సభ్యులు ఎలాంటి అనుమతులు లేకుండా పదుల సంఖ్యలో భారీ వృక్షాలను నరికి వేసిన విషయాన్ని అటవీశాఖ అధికారులు నిర్ధారించాలని పట్టణవాసులు కోరుతున్నారు. వాల్టా యాక్ట్ కింద కేసు నమోదు చేస్తూ దర్యాప్తు చేసి, కోల్పోయిన పచ్చదనానికి బదులుగా భారీగా జరిమానా విధించాలని పలువురు తెలుపుతున్నారు. ఆ ముగ్గురు తో మళ్లీ పెద్ద ఎత్తున మొక్కలు కూడా నాటించాలని డిమాండ్ చేస్తున్నారు.

**సొంత భూముల్లో అయినా చెట్లు కొట్టేందుకు అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలి..**


నిబంధనల ప్రకారం చెట్లు కొట్టే ముందు అటవీ శాఖ వెబ్ సైట్ లో



ఆన్లైన్లోనూ అప్లై చేసుకోవాలి. ఎవరైనా చెట్లు కొట్టేందుకు అనుమతి కోరితే, విచారణ జరిపి, నిబంధనల ప్రకారం అనుమతులు జారీ చేస్తారు. కొద్ది మొత్తంలో అయితే జిల్లా అటవీ శాఖ అధికారి... పెద్ద సంఖ్యలో చెట్లను తొలగించాల్సి వస్తే 'జిల్లా ట్రీ ప్రొటెక్షన్ కమిటీ' విచారణ తర్వాత అనుమతులు జారీ చేయడం జరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు.

**చెట్లు నరికిన వారిపై కేసులు నమోదు చేయాలి**

చెట్లు నరికిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పలువురు తెలుపుతున్నారు.అనుమతులు లేకుండా చెట్లను నరికే హక్కు ఎవరికీ లేదు. ఉదయగిరి విల్లాస్ లో చెట్లు నరికిన నిందితులపై కేసులు నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. వాల్టా చట్టం 2002 సెక్షన్ 35(3), వాల్టా రూల్స్ 2004 సెక్షన్ 26(2) ప్రకారం కేసు నమోదు



చేయాలని తెలుపుతున్నారు. ఎవరు కూడా అటవీశాఖ అనుమతి లేకుండా చెట్లను ఇష్టా రీతిన నరికేయడం సరికాదన్నారు. ఏదైనా తప్పని పరిస్థితుల్లో చెట్లు నరకాల్సి వస్తే దాన్ని కూడా ఫారెస్ట్ అధికారుల నుంచి తప్పకుండా అనుమతి తీసుకోవలసిన నిబంధనలు ఉన్నాయి. కాదని ఇష్ట రీతిన వ్యవహరిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునే అధికారం సంబంధిత అధికారులకు ఉన్నాయి.

**చెట్లు నరికితే..ఒక్కో వృక్షానికి రూ.లక్ష జరిమానా..**

**“సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు...”**

చెట్లను నరకడం పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది.దీనివల్ల వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని..వర్షాలు సరిగ్గా పడవు.వాయు కాలుష్యం పెరుగుతుంది. ప్రజలు అనారోగ్యం పాలవుతారు.అందుకే చెట్లను నరకడం నేరం.ప్రతి ఒక్కరికీ పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉంది.చెట్లను నాటి..వాటిని సంరక్షించాలి.పర్యావరణాన్ని కాపాడితే మన భవిష్యత్తును మనం కాపాడుకున్నట్లేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. పర్యావరణ పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ఈ తీర్పుతో మరోసారి చెప్పింది.చెట్లు నరకడం మనిషిని చంపడం కంటే దారుణమని, పర్యావరణానికి నష్టం కలిగించే వారిపై దయ చూపరాదని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అక్రమంగా చెట్లు నరికితే ఒక్కోదానికి రూ.1 లక్ష నుండి రూ 5 లక్షల వరకు జరిమానా విధించాలని స్పష్టం చేసింది. అనుమతి లేకుండా చెట్లు నరికి పర్యావరణానికి హాని కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

**ఉదయగిరి విల్లాస్ సొసైటీ అధ్యక్షునికి వివరణ కోరగా....**


ఉదయగిరి విల్లాస్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు భారీగా చెట్లను నరికిన విషయమై సొసైటీ అధ్యక్షుడును వివరణ కోరగా చెట్ల నరికివేతకు తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశాడు.

# ప్రతిష్టాత్మకంగా బడి బాట

**మొదటి పేజీ తరువాయి...**



నిర్వహించాలని,విద్యార్థుల తక్కువ నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల నమోదు పెంచుటకై గ్రామంలోని ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని, కనీస సామర్థ్యాలు అయినటువంటి చదవడం రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో ఏర్పాటు చేసే మౌలిక వసతుల గురించి తల్లిదండ్రులకు వివరించాలని, వీటి ఆధారంగానే పాఠశాలలకు ప్రగతి సూచికలు ఇవ్వబడతాయని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ పాఠశాలలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలాగే ఎఫ్ఆర్ఎస్, ఇతర అంశాలపై దృష్టి పెట్టి సరియగు చర్యలు గైకొనాలని సూచించారు ,జిల్లాలోని భవిత కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని, కొత్త ప్రీ ప్రైమరీ విభాగాలను ప్రారంభించాలని, విద్యార్థుల సంఖ్యలేని పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని, పాఠ్యపుస్తకాల పంపిణీ చేయాలని, స్వయం సహాయక బృందాల



చేత పిల్లలకు యూనిఫామ్ కుట్టించాలని, నూతన టెక్నాలజీ ఏఐ, డిజిటల్ తరగతులను నిర్వహించాలని, విద్యాశాఖ బలోపేతానికి ప్రత్యేక కార్యచరణ ప్రకారం ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ రాజు, ఏఎం ఓ సుదర్శన మూర్తి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# నేడే జడ్చర్లకు సీఎం రేవంత్ రెడ్డి రాక

**ఉదండాపూర్ భూ నిర్వాసితులకు పూర్తి ఆర్ ఆర్ ప్యాకేజీ నిధులు చెల్లిస్తాం**

**నిర్వాసితులకు అన్ని మౌలిక సదుపాయాలతో పునరావాసం కల్పిస్తాం**

**ఉదండాపూర్ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి అండ**

**జడ్చర్ల అభివృద్ధిపై సీఎం సభలో కీలక ప్రకటనలు**

**భారీ ఎత్తున ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపు**



జడ్చర్ల, అక్షిత న్యూస్: జడ్చర్ల మున్సిపాలిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 5న జడ్చర్ల పట్టణానికి విచ్చేస్తున్నారని తెలిపారు.

ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉదండాపూర్ భూ నిర్వాసితులకు ప్రకటించిన ఆర్ ఆర్ (రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్) ప్యాకేజీకి సంబంధించిన నిధులను పూర్తిస్థాయిలో చెల్లిస్తామని స్పష్టం చేశారు. అలాగే నిర్వాసితులను గౌరవప్రదంగా పునరావాస ప్రాంతాలకు తరలించి, వారికి అవసరమైన అన్ని మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ఉదండాపూర్ నిర్వాసితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటారని, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం స్వయంగా ఉదండాపూర్ రిజర్వాయర్ ప్రాంతాన్ని సందర్శించాలని నిర్ణయించుకున్నప్పటికీ, కొన్ని అనివార్య పరిస్థితుల కారణంగా సభను జడ్చర్ల పట్టణంలోనే బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రేపు సీఎం రేవంత్ రెడ్డి మధ్యాహ్నం ఉదండాపూర్ ప్రాజెక్ట్ దగ్గరికి చేరుకొని, ప్రాజెక్టులో జరుగుతున్న పనులను పరిశీలించి, అక్కడి నుంచి నేరుగా జడ్చర్ల పట్టణంలో జరుగుతున్న భారీ బహిరంగ సభకు రానున్నారని తెలిపారు.

ఉదండాపూర్ ప్రాజెక్టు పూర్తి చేసి ఆ ప్రాంత ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉదండాపూర్ భూ నిర్వాసితుల కళ్లల్లో ఆనందం నింపే నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు.

రేపు నిర్వహించే ముఖ్యమంత్రి బహిరంగ సభలో జడ్చర్ల అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కీలక సందేశాలు వెలువడనున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు.

ఈ సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజనులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు.

## మ్యూల్ అకౌంట్స్ ద్వారా సైబర్ నేరగాళ్లతో చేతులు కలిపిన ఐదుగురు నిందితుల అరెస్ట్

**నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్**



నిర్మల్, అక్షిత ప్రతినిధి : 8.18 కోట్ల రూపాయల లావాదేవీలు గుర్తింపు డబ్బు ఆశతో తమ బ్యాంకు ఖాతాలు, ఏటీఎం కార్డులు, చెక్‌బుక్స్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలను సైబర్ నేరగాళ్లకు అప్పగించి ఆన్‌లైన్ మోసాలకు సహకరించిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.లోకేశ్వరం, సోన్ మండలాలకు చెందిన ఈ ఐదుగురు నిందితుల ఖాతాల ద్వారా సుమారు లి8.18 కోట్లకి రూపాయలకు పైగా లావాదేవీలు జరిగినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది.

కేసు వివరాల ప్రకారం, నిందితులు 2024 సంవత్సరం నుంచి తమ పేర్లతో పాటు వ్యాపార సంస్థల పేర్లపై వివిధ బ్యాంకుల్లో కరెంట్ ఖాతాలు ప్రారంభించి, వాటికి సంబంధించిన ఏటీఎం కార్డులు, చెక్‌బుక్స్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలను సైబర్ నేర ముఠాలకు అందజేశారు.

దేశంలోని పలు రాష్ట్రాల్లో అమాయకులను ఆన్‌లైన్ మోసాలకు గురిచేసి సంపాదించిన డబ్బును ఈ ఖాతాల ద్వారా స్వీకరించి, అనంతరం ఇతర ఖాతాలకు బదిలీ చేస్తూ నేరగాళ్ల డబ్బు జాడను దాచిపెట్టేవారు.ఇందుకు ప్రతిఫలంగా ఖాతాదారులు కమీషన్లు పొందినట్లు విచారణలో తేలింది.

విచారణలో నిమ్మ గజేందర్‌పై 9, మగ్గిడి నవీన్‌పై 28, మగ్గిడి మహేందర్‌పై 5, మేకల నిఖిల్‌పై 16, షికారి సాయి కృష్ణపై 6 సైబర్ ఫిర్యాదులు ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో నమోదు అయ్యాయి.వీరు నిర్వహించిన వివిధ బ్యాంకు ఖాతాల విశ్లేషణలో భారీ మొత్తంలో లావాదేవీలు జరిగినట్లు బయటపడింది.

ఇప్పటివరకు విశ్లేషించిన ఖాతాల్లో నిమ్మ గజేందర్‌కు చెందిన ఆర్ వి ట్రేడర్స్ ఖాతా ద్వారా సుమారు 2.69 కోట్ల రూపాయలు, మగ్గిడి నవీన్ కు చెందిన అజాన్ ట్రేడర్స్ ఖాతా ద్వారా సుమారు 2.11 కోట్ల రూపాయలు, మగ్గిడి మహేందర్ కు చెందిన ఎన్ ఆర్ ఎంటర్‌ప్రైసెస్ ఖాతా ద్వారా సుమారు 91.36 లక్షల రూపాయలు,మేకల నిఖిల్‌కు చెందిన హెచ్ ఆర్ ఆటోమొబైల్స్ హార్డవరే ఎలక్ట్రికల్స్ ఖాతా ద్వారా 1.18 కోట్ల రూపాయలు, షికారి సాయి కృష్ణకు చెందిన హెన్ ఎంటర్‌ప్రైసెస్ ఖాతా ద్వారా 1.28 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయి.మొత్తం మీద రూ.3.84 కోట్లకు పైగా నగదు చలామణి జరిగినట్లు నిర్ధారించడం జరిగింది.

లోకేశ్వరం మండలానికి చెందిన ముగ్గురు నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, సోన్ మండలానికి చెందిన మరో ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకోవడం జరిగింది.వీరికి సంబంధించిన ఇతర బ్యాంకు ఖాతాలు, సైబర్ నేర ముఠాలతో ఉన్న సంబంధాలు, కమీషన్ చెల్లింపులు, డిజిటల్ ఆధారాలపై మరింత లోతైన విచారణ కొనసాగుతోందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డబ్బు ఆశతో తమ బ్యాంకు ఖాతాలు, ఏటీఎం కార్డులు, చెక్‌బుక్స్, మొబైల్ నంబర్లు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలను ఇతరులకు అప్పగించవద్దని హెచ్చరించారు. అలాంటి చర్యలు సైబర్ నేరాలకు సహకరించినట్లుగా పరిగణించబడతాయని, అనుమానాస్పద సైబర్ కార్యకలాపాలు గమనించిన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా ఎిఎవిఈిఎఎ.న్రశిఱ.ఱఅ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఈ కేసు చేదనలో చాక చక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన భైంసా ఏఎస్పీ సాయి కిరణ్,ఐపీఎస్, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, ముధోల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, సోన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ,ఎస్.ఐ లు గోపి, అశోక్, సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

**అరెస్టు చేసిన నిందితుల వివరాలు.**

నిమ్మ గజేందర్, కిష్టాపూర్ గ్రామం, లోకేశ్వరం మండలం, మగ్గిడి నవీన్, కిష్టాపూర్ గ్రామం, లోకేశ్వరం మండలం, మగ్గిడి మహేందర్, కిష్టాపూర్ గ్రామం, లోకేశ్వరం మండలం, మేకల నిఖిల్, మాదాపూర్ గ్రామం, సోన్ మండలం, షికారి 4సాయి క్రిష్ణ, మాదాపూర్, సోన్ మండలం.

## బాధితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ/అక్షిత న్యూస్: వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో గత కొద్ది రోజుల క్రిందట అనారోగ్య కారణాలతో బండారి పెంటమ్మ మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నక్కల మాధవరెడ్డి 10000 రూపాయలను, కోమటిరెడ్డి ఇంద్రారెడ్డి ఐదువేల రూపాయలను, బుగ్గ మనోజ్ కుమార్ 5000 రూపాయలను, అందజేశారు. అలాగే అదే గ్రామంలో ప్రమాదానికి గురైన పల్లెర్ల యాదయ్యకు పదివేల రూపాయలను, దొడ్డి దాసుకి 5వేల రూపాయలను నక్కల మాధవరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేముల అనూష మల్లేష్, ఉప సర్పంచ్ వద్దేమాన్ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశం, వాకిటి సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్కు దామోదర్ రెడ్డి, వార్డు మెంబర్లు పర్వతం సంతోష్ , సిలువేరు మహేష్, వేముల పుష్ప, బుగ్గ మల్లయ్య బండారు నరేష్ పల్లెర్ల భిక్షపతి, పల్లెర్ల కిషన్ పల్లర్ల మల్లేష్, బండారు చింటూ బండారు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులపై పవన్ వ్యాఖ్యలు అజ్ఞానానికి పరాకాష్ట

**నోరుపారేసుకుంటే యువత చూస్తూ ఊరుకోదు**

**ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి మండిపాటు**



ఖమ్మం/అక్షిత బ్యూరో : 2019 ఎన్నికల్లో సొంతంగా గెలిచే రాజకీయ బలం లేక కమ్యూనిస్టుల వెంటా తిరిగిన పవన్ కళ్యాణ్‌కు నేడు వారు శత్రువులుగా కనిపిస్తున్నారా?" అంటూ జనసేన అధినేత అవకాశవాద రాజకీయాలపై ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో యువత నిరుద్యోగంతో నడిరోడ్డున పడుతుంటే ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ శక్తులకు తెగనమ్ముతుంటే పాలకుల వైఫల్యాలను ప్రశ్నించడం చేతకాని పవన్ కేవలం పాలకుల మెప్పు కోసమే కమ్యూనిస్టులపై విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. కమ్యూనిస్టుల త్యాగాలపై నోరుపారేసుకుంటే యువత చూస్తూ ఊరుకోదని పవన్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కార్మికులకు లభించిన 8 గంటల పనిదినం కనీస వేతనాలు పేదలకు భూమి దక్కేలా చేసిన భూసంస్కరణలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై ఒక్క రోజైనా లాఠీ దెబ్బలు తిన్న చరిత్ర లేని పవన్ కళ్యాణ్‌కు త్యాగాల చరిత్రను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలపై దుష్ప్రచారాన్ని సాగిస్తే ప్రజా క్షేత్రంలో పవన్ కళ్యాణ్‌ను నిలదీసి తగిన బుద్ధి చెబుతామని శ్రీనాథ్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.ఈ సమావేశం లో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్ ఏఐవైఎఫ్ మండల నాయకులు ఆలేటి ఉమామహేష్ బాలిన కృష్ణంరాజు రంజిత్ ఉన్నారు.

# విద్యా సంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జైలుకే

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**వరంగల్, అక్షిత బ్యూరో:** వ్యాపారస్తులు ఎవరైనా పాఠశాల, కళాశాల, ఇతర విద్యా సంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జైలు జీవితం తప్పదని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. మరి కొన్ని రోజుల్లో కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు రీఓపెనింగ్కు సిద్దమవుతున్నాయి. అయితే, స్కూళ్లు, కాలేజీల పరిసరాల్లోని పాన్ షాపులు, ఇతర దుకాణాలు స్టూడెంట్లను చెడు అలవాట్ల వైపు మళ్లిస్తున్నాయనే ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. గుట్కా, సిగరెట్లు తదితర పొగాకు ఉత్పత్తులను విక్రయించడం ద్వారా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడే ప్రమాదం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వరంగల్ కమిషనరేట్ పరిధిలో 'ఆపరేషన్ సేఫ్ స్కూల్' పేరుతో విస్తృత తనిఖీలు నిర్వహి స్తున్నారు. మైనర్లు, స్కూల్ స్టూడెంట్లకు గుట్కా, సిగరెట్లు వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మకుండా విద్యాసంస్థల సమీపంలోని పాన్ షాపులు, ఇతర దుకాణాలను తనిఖీ చేస్తున్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి స్కూళ్లు, కాలేజీల పరిసరాలను టొబాకో ఫ్రీ జోన్లుగా మార్చేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు చర్యలు తీసుకోనేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగం విద్యా సంస్థ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులను నిషేధమని తెలియజేస్తూ రూపొందించిన గోడ పత్రికను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత మనందరిపై వుందని. ముఖ్యంగా విద్యార్థులు చెడు అలవాట్లకు అలవాట్లకు బానిసలుగా మారకుండా చేపడుతున్న చర్యల్లో భాగంగా విద్యా సంస్థ పరిసరాల్లో పొగాకు విక్రయాలు నిషేధించబడ్డాయని. ఎవరైనా విద్యా సంస్థల వద్ద విక్రయాలపాల్పడితే సిగరెట్ అండ్ అదర్ టొబాకో ప్రొడక్ట్స్ - 2003 యాక్ట్ క్రింద చర్యలు తీసుకోబడుతాయని, అలాగే మైనర్లకు కూడా పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జస్టిస్ జువైనల్ యాక్ట్ 2015 యాక్ట్ 77 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఎవరైన విద్యా సంస్థల వద్ద పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, సి సి ఆర్ బి ఏసీపీ డేవిడ్ రాజు, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సుజాత, ఏ. ఎస్. ఐ రాజేందర్ ప్రసాద్ పాల్గొన్నారు

## అనారోగ్యంతో మృతి చెందిన వృద్ధుడుకి దహన సంస్కారాల నిమిత్తం వారి ఆర్థిక సహాయం

### సహాయం అందించిన భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 30 వ వార్డు మదర్ తెరెస్సా కాలనీ కి చెందిన సిలివేరు వెంకన్న అనారోగ్య కారణం గా నిన్న సాయంత్రం మృతి చెందిన విషయం స్థానికుల ద్వారా తెలుసుకొని తాను అందుబాటులో లేకపోయినా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇమ్మాన్యేలు కి ఫోన్ చేసి వివరాలు తెలుసుకొని వెంకన్న మృతికి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. దహన సంస్కారాలకి తన సొంత నిధుల నుండి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం గా వెంటనే పంపించి స్థానికులు ఇమ్మాన్యేలు మల్లేష్ మహేందర్ ల ద్వారా వారి కుటుంబానికి అందించి ఏ అవసరం అయిన వెంటనే తన దృష్టికి తీసుకు రమ్మని చెప్పి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

### ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు పూర్తి చేయాలని రైతులకు పిలుపు.. ఉపాధి హామీ పథకంలో ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యం



**ములుగు, అక్షిత న్యూస్:** గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో కలెక్టర్ పాల్గొని గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలను సందర్శించి స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామసభల్లో ప్రజలు ప్రస్తావించే అంశాలను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేసేందుకు డీఆర్డీవో, ఎంపీడీవోలు, ఎంపీఓల సమన్వయంతో జిల్లా స్థాయిలో జాబ్ క్యాలెండర్ రూపొందించనున్నట్లు వెల్లడించారు. తాగునీటి ట్యాంకు నిర్మాణంతో పాటు గ్రామంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు పూర్తి చేసుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు వేదికల ద్వారా రైతులకు అవసరమైన సహకారం అందుబాటులో ఉంటుందని చెప్పారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కార్మికుల భాగస్వామ్యం పెరగడం వల్ల గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీఓ భవనాలు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరింత నిధులు సమకూరే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకయ్య, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మల్లోని చెరువు తండా గ్రామపంచాయతీలో గ్రామ సభ

### మా సమస్యలు పరిష్కరించండి సార్

### గ్రామ సర్పంచి నిరంజన్



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా గురువారం లింగాల మండల పరిధిలోని మల్లోని చెరువు తండా గ్రామపంచాయతీలో గ్రామ సభ గ్రామపంచాయతీ సర్పంచి నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామ సభకు మండల అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చిన పంచాయతీ దృష్టికి తీసుకువచ్చి అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నిరంజన్ మాట్లాడుతూ గ్రామంలో స్థితుల వ్యవస్థలో ఉన్నటువంటి స్తంభాలకు కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలి. గ్రామంలో డ్యామేజ్ అయినటువంటి పోల్స్ 12 ఉన్నాయి వాటి స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలి. త్వరలో స్తంభాలు ఏర్పాటు చేస్తానని ఏఈ అప్పలనాయుడు తెలిపారు.. వ్యవసాయ అధికారి అనిల్ మాట్లాడుతూ చాలామంది క్రాప్ బుకింగ్ చేసుకోలేదని. అనువైన పంటలను వేసుకోవాలని సూచించారు. గ్రామంలో పాఠశాల భవనం లేకపోవడంతో విద్యార్థులు వర్షాకాలంలో పాఠశాలకు వెళ్లలేకపోతున్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ కూడా ఇసుక కొరత ఉన్నది. మా గ్రామం చుట్టుపక్కల వాగులలో ఉన్న ఇసుక తీసుకురావడానికి ఫారెస్ట్ అధికారులు అడ్డుపడుతున్నారు. వెంటనే మా సమస్యలు పరిష్కరించాలని సర్పంచి అధికారులకు మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. విద్యుత్ ఏఈ అప్పలనాయుడు. మండల విద్యాధికారి బషీర్ అహ్మద్. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు. ఎంపీ ఓ రాముడు. ఏపీవో ఇమామ్ అలీ. పంచాయతీ కార్యదర్శి , వెలుగు సిసి చందు. అంగన్వాడి సూపర్వైజర్ గిరిజ. అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్త గ్రామ వార్డు సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## వనపర్తి జిల్లా,ఆత్మకూర్ మున్సిపాలిటీలో ప్రజాపాలన



**వనపర్తి,అక్షిత ప్రతినిధి:** ప్రగతి ప్రణాళిక (99 రోజులు) నేపథ్యంలో ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధి 2, 3, 8 వార్డుల వార్డు సభలు నిర్వహించబడ్డాయి. మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి జి. నాగమణి, వైస్ చైర్మన్ శ్రీ ఎం. శ్రీనివాసు, మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎ. నరేష్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ వీణ రహ్మతుల్లా, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ జయన్న, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పెద్దఎత్తున ప్రజలు ఈ సభల్లో పాల్గొన్నారు.

సభలో చెత్త నిర్వహణ, వర్షనీర్వాహక చర్యలు, తాగునీటి సరఫరా, రోడ్లు, వీధి దీపాలు హరితహారం మరియు పర్యావరణ పరిరక్షణ పై ప్రత్యేకంగా చర్చ జరిగింది. మున్సిపల్ చైర్పర్సన్ నాగమణి ప్రతి పౌరుడిని శుభ్రతలో భాగస్వాములయ్యేలా ఆహ్వానించగా, వైస్ చైర్మన్ శ్రీనివాస్ కాలువల శుభ్రతకు ప్రజల సహకారం కోరారు. కమిషనర్ జల్ సంచయ్ --- జల్ భాగీదారి కార్యక్రమం కింద వర్షపు నీటి నిల్వ సదుపాయాల స్థాపనపై మరియు పౌరులందరికి ప్రభుత్వ పథకాల (టీఖీడీ, ూ×=) గురించి అవగాహన చేశారు స్థానిక ఎస్సై జయన్న, ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన అవసరం ఉందని ప్లాస్టిక్ కవర్స్ లను వినియోగాన్ని తగ్గించాలనే సూచనలు వారు చేశారు పాఠశాలలో విద్యార్థులందరిని చేర్పడంలో తల్లిదండ్రుల బాధ్యతను కూడా ప్రజలతో పంచుకున్నారు... వార్డుల నుండి వచ్చిన ప్రజల సమస్యలను మున్సిపల్ అధికారులు తక్షణమే ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే శుభ్రత, పచ్చదనం మరియు సమగ్ర అభివృద్ధిని సాధించగలమని అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, రహమతుల్లా, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్ పాల్గొన్నారు.

# తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక వర్గం
# అత్యవసర సమావేశం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ కార్యనిర్వాహక వర్గము తేది 3 -6- 2026 అత్యవసర సమావేశము నిర్వహించింది. ఈ సమావేశంలో ప్రస్తుతం నిర్మాణదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కూలంకుషంగా చర్చించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ సి.ప్రభాకర్ రావు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్లో సెంట్రింగ్ కార్మికుల రేట్లు వ్యవహారంలో సెంట్రింగ్ కార్మికులు సైట్లు దగ్గరికి వచ్చి బిల్డర్స్ అసోసియేషన్ రేట్లు పెంచినట్లుగా చెబుతూ వారి యొక్క అగ్రిమెంట్ పేపర్లు పట్టుకుని అందరూ సంతకం పెట్టాలని కోరుతున్నట్లుగా తమ దృష్టికి వచ్చినట్టుగా అసోసియేషన్ సభ్యులకు తెలియపరిచారు. వారు మాట్లాడుతూ హైదరాబాదులోని ఏ అసోసియేషన్స్ అనగా క్రెడాయ్ , నేరేడుకో అలాగే టి.బి.ఎఫ్ ప్రతినిధులు ఎవరు కూడా రేట్లు పెంచినట్టుగా ఎక్కడ ఎవరికి చెప్పి ఉండలేదని తెలియపరిచారు. ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సెంట్రింగ్ కాంట్రాక్టర్ల రేట్లు పెంపుని వ్యతిరేకిస్తూ, సెంట్రింగ్ కాంట్రాక్టర్ల మిగిలిన కోరికలు అయిన హెల్త్ కార్డు విషయంలో కానీ ఈ.ఎస్.ఐ వ్యవహారంలో కానీ అదేవిధంగా కార్మికులకు ఏమైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వం నుంచి పొందే ఏదైనా ఎక్స్గ్రేషియా విషయంలో కానీ అన్ని అసోసియేషన్లు కార్మికులకి అండగా ఉండి చేయూతనందిస్తామని తెలియపరిచారు. ప్రస్తుత రేట్లు పెంపుదల అనేది ఎవరి వ్యక్తిగతం వారిది కానీ అసోసియేషన్లు ఎవరికి ఎటువంటి బాధ్యత లేదని నచ్చిన వాళ్ళు వాళ్లకు తోచిన రేటు పెంచి వారి యొక్క కాంట్రాక్టర్ తో మాట్లాడుకోవాల్సిందే గాని ఏ ఒక్క అసోసియేషన్ పెంపును సమర్థించలేదని తెలియపరిచారు. అదేవిధంగా ఎవరైనా సెంట్రింగ్ కాంట్రాక్టర్ల ప్రతినిధులు సైట్ల వద్దకు వచ్చి ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నం చేస్తే వారి మీద క్రిమినల్ కేసులు పెట్టడానికి కూడా అసోసియేషన్ సభ్యులు వెనుకాడరని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం బిల్డర్స్ ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య అయినా ట్రాన్స్ఫార్మర్ వ్యవహారం మీద కూడా అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వము ట్రాన్స్ఫార్మర్ వ్యవహారాల్లో తీసుకొచ్చిన మార్పుల వల్ల బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తు ఎరిగి, అదేవిధంగా ప్రస్తుతం ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు చేసిన మార్పుల వల్ల జరుగుతున్న ఇబ్బందులు గుర్తు ఎరిగి తక్షణము బిల్డర్లకు ట్రాన్స్ఫార్మర్స్ మరియు మీటర్లు పొందడంలో ఎదురవుతున్న సమస్యలను తదనుగుణంగా కొనుగోలుదారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను తక్షణం పరిష్కరించాలని, దానికోసం భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకుందామని సభ్యులను కోరడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుతం ప్రభుత్వము ప్రతిపాదించిన మార్కెట్ విలువల పెంపు గూర్చి మాట్లాడుతూ ల్యాండ్స్ రేట్లు పెంచడంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది ఉండదు కానీ అపార్ట్మెంట్ల , ఎస్. ఎఫ్. టి. రేట్లు విషయం లో ప్రభుత్వం పునరాలోచించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా ఎస్ ఎఫ్ టి రేట్లు పెరగడం వలన కొనుగోలుదారుడు మీద అధిక భారం స్టాంప్ డ్యూటీ అదే విధంగా జిఎస్టి రూపంలో పడుతుందని అందువల్ల కొనుగోలుదారునికి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా లోగడ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయాంలో చేసిన విధంగా ఎఫర్టబుల్ హౌసింగ్ స్కీమ్ కింద స్టాంప్ డ్యూటీ లో తగ్గుదల చేయాలని అదేవిధంగా మహిళల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసినచో మరియొక 1% తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రం ఇవ్వాలని ప్రతిపాదించారు. ఈ మీటింగ్ లో ప్రగతి నగర్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వి. శ్రీనివాస్ , బి.రాజా రెడ్డి , నారాయణరెడ్డి , గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మిరియాల రాఘవరావు , కే.రాజారెడ్డి , పి.బి.ఎస్. విశ్వనాథ్ ,సమ్మెట ప్రసాద్ , శశిధర్ రెడ్డి , స్వప్న శ్రీనివాస్ ,ఉప్పల్ అసోసియేషన్ ప్రతినిధులు ఆకుల సత్యనారాయణ , ఎస్ రమేష్ , జక్కా వెంకటరెడ్డి , సి. హెచ్ మురళి , పద్మాకర్ రెడ్డి ఈస్ట్ జోన్ బిల్డర్స్ ప్రతినిధులు టి. నరసింహారావు , కూకట్పల్లి జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కే.చక్రపాణి , బి.గోపాల్ , యోగేంద్ర సింగ్ అదేవిధంగా గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ టీ. విద్యాసాగర్ , మధు, రమేష్ బాబు, మోహన్ రావు , సురేష్ పాల్గొన్నారు. చిన్న బిల్డర్స్ యొక్క మనుగడ కోసం ఒక జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసుకుని ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాలు అందజేయాలని, ప్రభుత్వానికి ఎంతో ఆదాయాన్ని సమకూరుస్తున్న నిర్మాణ రంగాన్ని కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, తదనగుణంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని ప్రతినిధులు చెప్పారు. ప్రభుత్వం చిన్న బిల్డర్లు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను తక్షణంపరిష్కరించ వలసిందిగా కోరుకుంటూ లేనియెడల నిర్మాణాలను తాత్కాలికంగా నిలిపివేస్తూ వారి యొక్క నిరసన తెలియజేయడానికి కూడా కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేశారు.

# గీతంలో ముగిసిన
# భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ...

**పటాన్చెరు అక్షిత ప్రతినిధి:** 'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమం (ఆర్పీడీపీ) హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతికశాస్త్ర విభాగం నిర్వహించింది. భావనాత్మక అవగాహనను ప్రయోగాత్మక అభ్యాసం, వినూత్న బోధనా పద్ధతులతో అనుసంధానించడం ద్వారా పాఠశాల, యూజీ స్థాయిలలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేయడానికి దీనిని రూపొందించారు. తరగతి గది బోధనలో శాస్త్రీయ జిజ్ఞాస, క్రియాశీల అభ్యాసం, భావనాత్మక స్పష్టత, ప్రత్యక్ష ప్రయోగాలను ప్రోత్సహించడంపై దృష్టి సారించింది. ఈ ఆర్పీడీపీ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల నుంచి విశిష్ట విద్యావేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులను ఒక చోట చేర్చింది. నిపుణుల ఉపన్యాసాలు, ప్రదర్శనలు, ముఖాముఖి ద్వారా, ఇందులో పాల్గొన్నవారు అధునాతన భౌతికశాస్త్ర భావనలు, ఆధునిక విద్యా సాంకేతికతలు, ఐసీటీ ఆధారిత బోధనా పద్ధతులు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులు,



సిమ్యులేషన్లు, సమర్థవంతమైన విద్యార్థి మూల్యాంకన వ్యూహాలపై విలువైన అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అయస్కాంతత్వం, అణు వికిరణం, స్వయంగా తయారు చేసుకునే (డీఐవై) ఫిజిక్స్ కిట్లు, వినూత్న తరగతి గది బోధనా పద్ధతులు, అభ్యసన మదింపు పద్ధతులు వంటి అనేక సమకాలీన అంశాలను చర్చించారు. తొలిరోజు, గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్. అనంత రామకృష్ణ, విశిష్ట ఆచార్యులు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా, ప్రొఫెసర్ జి. రవికుమార్, ఐఐటీ మద్రాసు పూర్వ ఆచార్యుడు ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్, ఐఐఎస్సీ బెంగళూరు ప్రొఫెసర్ విబోర్ సింగ్, బార్క్ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు వంటి ప్రఖ్యాత భౌతికశాస్త్ర విద్యావేత్తలు, పరిశోధకులు ఉపన్యాసాలు, ముఖాముఖి నిర్వహించారు. అధునాతన భౌతిక శాస్త్ర భావనలు, వాటి వాస్తవ ప్రపంచ అనువర్తనాలు, సమర్థవంతమైన తరగతి గది, ప్రయోగశాల బోధనా పద్ధతులపై వారు చర్చించారు. పాఠశాల, యూజీ స్థాయిలలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో, ఈ సదస్సు అభ్యాసకుడి-కేంద్రీకృత బోధనా పద్ధతులు, తరగతి గదిలో భాగస్వామ్యం, అనుభవపూర్వక అభ్యసనం, ఫలితాధారిత మదింపు వ్యూహాలపై దృష్టి సారించారు. ఇందులో పాల్గొన్న భౌతికశాస్త్ర అధ్యాపకులు, తమ ప్రతిస్పందనలో, ఈ కార్యక్రమాన్ని ఎంతగానో ప్రశంసించారు. ప్రస్తుత విద్యా వాతావరణంలో భౌతికశాస్త్ర విద్యను మెరుగుపరచడానికి ఉన్నత భావనల పరిచయం, ప్రత్యక్ష ప్రయోగాలు, వినూత్న బోధనా పద్ధతులు అత్యవసరం అని వారు పేర్కొన్నారు. ప్రముఖ నిపుణులతో సంభాషించడానికి, వారి వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ఒక ప్రత్యేక వేదికను అదించినందుకు వారు గీతం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని భౌతికశాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేశారు.

# కొత్తకుంటపల్లి గ్రామంలో గ్రామ సభ
## గ్రామ సర్పంచి జ్ఞానేశ్వర్ రెడ్డి



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా గురువారం లింగాల మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామపంచాయతీలో సర్పంచి జ్ఞానేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామ సభకు మండల అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చిన పంచాయతీ దృష్టికి తీసుకువచ్చి అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి జ్ఞానేశ్వర్ రెడ్డి ఉపసర్పంచ్ పి బాలయ్య.. ఎంపీడీవో చంద్రశేఖర్. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. విద్యుత్ ఏఈ అప్పలనాయుడు. మండల విద్యాధికారి బషీర్ అహ్మద్. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు. ఎంపీ ఓ రాముడు. ఏపీవో ఇమామ్ అలీ. పంచాయతీ కార్యదర్శి శివశంకర్. సింగల్ విండో డైరెక్టర్ బాలరాజు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ఆంజనేయులు. అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్త గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మంగళపల్లి గ్రామాన్ని వేములవాడ మండలంలో విలీనం చేయాలి
## నిరసన బాట పట్టిన మంగళపల్లి వార్డు సభ్యుడు




**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామస్తులు తమ గ్రామాన్ని వేములవాడ మండలంలో విలీనం చేయాలనే డిమాండ్తో నిరసన గళం విప్పారు. మంగళపల్లి గ్రామానికి చెందిన మూడో వార్డు సభ్యుడు ఉప్పుల జీవరత్నం వినూత్న రీతిలో తన నిరసనను వ్యక్తం చేశారు. గ్రామాన్ని వేములవాడ మండలంలో కలపాలన్న ప్రధాన డిమాండ్తో కూడిన ప్లకార్డులు, ఫ్లెక్సీలను శరీరానికి ధరించి ఆయన వేములవాడ కోరుట్ల బస్టాండ్ నుండి చెక్కపల్లి బస్టాండ్ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళపల్లి గ్రామం ప్రస్తుతం కోనరావుపేట మండలంలో ఉందని, అయితే మండల కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 17 నుండి 18 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రవాణా సౌకర్యాలు లేక గ్రామస్తులు, విద్యార్థులు, వృద్ధులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. భౌగోళికంగా మంగళపల్లికి వేములవాడ పట్టణం ఎంతో దగ్గరగా ఉందని, తెల్లవారుజాము నుంచే తమకు కావాల్సిన నిత్యావసరాలు, ఇతర అవసరాల కోసం తాము వేములవాడ పట్టణంపైనే ఆధారపడుతున్నామని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజల కష్టాలను గుర్తించి ప్రభుత్వం మంగళపల్లిని వేములవాడ మండలంలో విలీనం చేయాలని జీవరత్నం డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో పలువురు గ్రామస్తులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.


# జాడలేని మిషన్ భగీరథ

### ఇప్పటివరకు గ్రామంలోకి చేరని మిషన్ భగీరథ నీరు

### పథకం ప్రారంభమై దశాబ్ద కాలం గడుస్తున్నా గ్రామానికి రాని నీరు

### మిషన్ భగీరథ అధికారుల లక్ష్యం గ్రామస్తులకు శాపం

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** మిషన్ భగీరథ నీరు రాక ఆ గ్రామం తల్లడిల్లుతోంది.. తలాపున గోదావరి పెట్టుకుని చాప దూపకేడిచినట్టు.. గ్రామం చుట్టూ నీటిపారుదల ప్రాజెక్టులు , గ్రిడ్ లు పెట్టుకొని ఆ గ్రామ ప్రజలు నీరురాక అవస్థలు పడుతున్నారు...తమ గ్రామంలో ఉన్న గ్రిడ్ నుండి చుట్టూ పక్కల గ్రామాలకు మిషన్ భగీరథ నీరు పోతున్న మా గ్రామంలోకి నీరు రావడంలేదని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. మిషన్ భగీరథ నీరు రాక ఇబ్బందులు పడుతున్న గొల్ల





బుద్ధారం గ్రామ ప్రజల పై అక్షిత ప్రత్యేక కథనం..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొల్లబుద్ధారం గ్రామంలో మిషన్ భగీరథ నీరు రాక ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు..మిషన్ భగీరథ పథకం ప్రారంభం అయ్యి సంవత్సరాలు గడుస్తున్న మా గ్రామానికి ఇంత వరకు మిషన్ భగీరథ నీరు రావడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..మిషన్ భగీరథ నీటి కోసం గతంలో కాంట్రాక్టర్ లు పైప్ లైన్ వేశారని, అవి నాసిరకం గా ఉన్నాయన్నారు..మాములు పైపులను వేసి కాంట్రాక్టర్ లు చేతులు దులుపుకున్నారని అవి ఎక్కడికక్కడ పగిలి పోయాయన్నారు..ఇంత వరకు చుక్క నీరు మిషన్ భగీరథ ద్వారా ఇళ్లకు రాలేదని వాపోయారు..గ్రామంలో దాదాపు 350 గృహాలు ఉన్నాయని 1500 మంది జనాభా ఉన్నారన్నారు..మిషన్ భగీరథ పథకం ప్రారంభం అప్పుడు పైపులు వేసిన అవి నిరుపయోగం గానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. వేసిన పైపులు నాసిరకం కావడంతో ఎక్కడిక్కడ పగిలిపోయాయన్నారు.. గొల్ల బుద్ధారం లో మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ఉన్న తాగు నీరు గ్రామానికి రాదని వాపోతున్నారు.. గ్రిడ్ కేంద్రంగా చుట్టూ పక్కల గ్రామాలకు మిషన్ భగీరథ నీరు అందుతుందని గొల్ల బుద్ధారం కు మాత్రం మిషన్ భగీరథ నీరు రావడం లేదని గ్రామస్తులు ఆరోపించారు.. ఎన్నిసార్లు అధికారులకు తమ సమస్యను తెలియజేసిన వారు పరిష్కరించలేదన్నారు.. మిషన్ భగీరథ పైప్ లైన్ల పేరుతో నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.. ఇప్పటివరకు మిషన్ భగీరథ పథకం ద్వారా తమ గ్రామానికి నీరు రాలేదని వేసిన పైప్ లైన్లన్నీ ఎక్కడికి అక్కడ పగిలిపోయాయని గ్రామ ప్రజలు తెలిపారు.. తమ చుట్టూ ఉన్న గ్రామాలకు మిషన్ భగీరథ నీరు వస్తున్న తమకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం తమ గ్రామానికి మాత్రం నిరుపయోగంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.. తమ గ్రామం ఉంటే అధికారులకు ఎందుకు అంత నిర్లక్ష్యం అని ప్రజలు వాపోయారు..

**మిషన్ భగీరథ నీరు కోసం అధికారులను కలుస్తున్నాం-సర్పంచ్ కిరణ్**

మిషన్ భగీరథ నీరు కోసం జిల్లా కలెక్టర్ ను ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాలు ఇస్తున్నామని గొల్ల బుద్ధారం సర్పంచ్ కిరణ్ అన్నారు.. గ్రామంలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా నాలుగు బోర్ల సహాయంతో నీటి సరఫరా చేస్తున్నామని అని తెలిపారు.. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామానికి మిషన్ భగీరథ నీరు అందించాలని సర్పంచ్ కోరుతున్నారు..

## విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది

### ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బీఈడీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో మహబూబ్‌నగర్‌కు చెందిన నీరటి ఉదయ్ కుమార్ రెడ్డి, మహ్మద్ ఒమర్ ముజాహిద్‌లు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. సోషల్ విభాగంలో 150 మార్కులకు 122.58 మార్కులు సాధించి రాష్ట్రంలో 3వ ర్యాంక్ పొందిన నీరటి ఉదయ్ కుమార్ రెడ్డి, గణితంలో 150 మార్కులకు 119 మార్కులు సాధించి 9వ ర్యాంక్ సాధించిన మహ్మద్ ఒమర్ ముజాహిద్‌లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ పేరు రాష్ట్ర స్థాయిలో నిలబెట్టినందుకు విద్యార్థులను ఆయన ప్రశంసించారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోందని, అందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఉపాధ్యాయ శిక్షణ పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ ఫరూక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల మేజర్ గ్రామపంచాయతీలో గ్రామ సభ

### సమస్యల పరిష్కారానికి గ్రామసభ

### గ్రామ సర్పంచి పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా గురువారం లింగాల మండల కేంద్రంలోని లింగాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామ సభకు మండల అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చిన పంచాయతీ దృష్టికి తీసుకువచ్చి అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య, ఉపసర్పంచ్ వీరస్వామి.. ఎంపీడీవో చంద్రశేఖర్. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. విద్యుత్ ఏఈ అప్పలనాయుడు. మండల విద్యాధికారి బషీర్ అహ్మద్. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు. ఎంపీ ఓ రాముడు. ఏపీవో ఇమామ్ అలీ. పంచాయతీ కార్యదర్శి మల్లేష్. అంగన్వాడి సూపర్వైజర్ గిరిజ. అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్త గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మశాస్త్ర పరిరక్షణకు కట్టుబడి ఉంటాం

### అయ్యప్ప స్వామి ఆలయంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్

### ఆలయ శాశ్వత సభ్యత్వం స్వీకరణ



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా రాజనగరం దగ్గర ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం సందర్శించి అక్కడ ఉన్న మిత్రులు చందు స్వామి, అనిల్ స్వామి, కృష్ణ సాగర్ స్వామి సూచన మేరకు ఆలయ పూజారికి, అధ్యక్షుడు ముత్తు స్వామికి అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్ 20116 రూపాయలు ఇచ్చి ఆలయ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. వనపర్తికి పడమటి భాగంలో ఉన్న ఈ ఆలయ అభివృద్ధికి మిత్రుల సహకారం తీసుకుంటామని ఇక్కడ జరిగే అభివృద్ధికి మేము కూడా పాల్గొంటామని సతీష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు కొత్త గుల్ల శంకర్ టిడిపి, రాజనగరం రవి బిజెపి, శివకుమార్ బిఆర్ఎస్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అప్పాయిపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సభ

### సబ్ స్టేషన్ నుండి గ్రామానికి విద్యుత్తు లైన్ ఏర్పాటు చేయండి

### గ్రామ సర్పంచి మూడవత్ విజయకృష్ణ

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా గురువారం లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సభ:గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచి మూడవత్ విజయకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామ సభకు మండల అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చిన పంచాయతీ దృష్టికి తీసుకువచ్చి అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మూడవత్ విజయకృష్ణ మాట్లాడుతూ ఏఈఓ శ్రీనిధి మాట్లాడుతూ చాలామంది క్రాప్ బుకింగ్ చేసుకోలేదని. అనువైన పంటలను వేసుకోవాలని సూచించారు. గ్రామంలో పాఠశాల భవనం మూడు గదులు శిథిల వ్యవస్థకు చేరుకున్నాయని వర్షాకాలంలో రెండు క్లాసులు ఒకే దగ్గర కూర్చోబెట్టి చదువు చెప్పాల్సి వస్తుందని. తరగతి గదులు మంజూరు చేసేందుకు కృషి చేయాలని అన్నారు. మిషన్ భగీరథ నీళ్లు సరిగా రావడం లేదని సర్పంచ్ సభ దృష్టికి తెచ్చారు. విద్యుత్ ఏయి మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుత్తు పట్ల జాగ్రత్త వహించాలని




సూచించారు. సబ్ స్టేషన్ నుండి నేరుగా గ్రామానికి సరఫరా సబ్ స్టేషన్ నుండి నేరుగా గ్రామానికి సరఫరా అయ్యేవిధంగా చూడాలని ఏ ఈ దృష్టికి గ్రామ సర్పంచ్ తెచ్చారు. ఐసిడీఎస్ సూపర్వైజర్ గిరిజ మాట్లాడుతూ గ్రామంలో ఒకే అంగన్వాడి సెంటర్ ప్రభుత్వ భవనంలో ఉన్నదని. రెండు భవనాలు అద్దె భవనంలో నడుస్తున్నాయని సూచించారు ఐసిడీఎస్ సెంటర్లు మంజూరు అయినదాన్ని వెంటనే నిర్మించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు అరవింద మాట్లాడుతూ గ్రామంలో ఉపాధ్యాయులము అందరము ఉన్నాము విద్యార్థులు ప్రైవేటు స్కూల్ కి వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని వారు సభ దృష్టికి తీసుకువచ్చారు. మూడు తరగతి గదులు ఉన్నాయి శిథిలావస్థకు చేరాయి వాటిని కొత్త భవనాలు నిర్మించేందుకు కృషి చేయాలని అన్నారు. కేజీబీవీఎస్ఓ శారద మాట్లాడుతూ ఇంటర్ ఎంపీసీ బైపీసీ కోర్సులలో స్థానిక కేజీబీవీలో ఖాళీలు ఉన్నాయని గ్రామస్తులందరూ కూడా భర్తీ చేసేందుకు కృషి చేయాలని అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ ప్రమీల మాట్లాడుతూ 0 నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలు ఎక్కడైనా కనిపించినవో మరియు బయట తిరిగినవో ఇతర పనులలో ఉంటే వెంటనే 1098 కు కాల్ చేసి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజారామ్. గ్రామస్తులు మార్గం పర్వతాలు. మరియు వార్డు సభ్యులు. అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. విద్యుత్ ఏఈ అప్పలనాయుడు. మండల విద్యాధికారి బషీర్ అహ్మద్. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు. ఎంపీ ఓ రాముడు. ఏపీవో ఇమామ్ అలీ. పంచాయతీ కార్యదర్శి , వెలుగు సిసి చందు. అంగన్వాడి సూపర్వైజర్ గిరిజ. అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్త గ్రామ వార్డు సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో

# ఘనంగా ప్రత్యేక వార్డుల సభ

**ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజల కార్యచరణలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో ప్రత్యేక వార్డుల సభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జూన్ 4 నుండి 10వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ప్రతేక వార్డు సభలు జరగనున్నాయి. గురువారం మొదటి రోజు నగరంలోని చింతకుంట, కొత్తపల్లి, రేకుర్తి, సీతారాంపూర్, మల్కాపూర్, విద్యానగర్, పద్మానగర్, రాంనగర్ ప్రాంతాల పరిదిలో గల 14,15,16,17,18,19,20,21,22,23,24,25,46, 47, 48 డివిజన్లకు సంబంధించి రేకుర్తి ప్రాంతంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక వార్డుల సభ జరిగింది. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంబంధిత డివిజన్ల కార్పోరేటర్ల సమక్షంలో వార్డుల వారిగా ప్రజల సమస్యలు వాటి పరిష్కారం, పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై సభలో చర్చించారు నగరపాలక సంస్థ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల సమస్యలు, చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రస్తావించారు. నగరపాలక సంస్థలో ప్రధాన విభాగాలైన ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ విభాగాల వారిగా చేపడుతున్న కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంజనీరింగ్ విభాగం ద్వారా సంబంధిత 15 డివిజన్లలో యూఐడీఎఫ్ స్కీంలో 15 కోట్ల రూపాయల నిధులతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులతో పాటు ప్రస్తుతం 5 కోట్ల సాధారణ నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, మాన్ సూన్ ప్రిపరేషన్, 6 లక్షల నిధులతో డీ సి స్టేషన్, కార్యక్రమాలపై వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో మొత్తం 15 డివిజన్లలో కోటి 50 లక్షలతో డివిజన్లకు 10 లక్షల చొప్పున నిధులు కేటాయించి అంతర్గత రోడ్లు,మరుగునీటి కాలువల అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా భవన నిర్మాణ అనుమతుల మంజూరు, మస్టర్ ప్లాన్ అమలు, లే అవుట్ల పరిశీలన, అక్రమ నిర్మాణాల నియంత్రణ, రోడ్ల విస్తరణకు అవసరమైన ప్రణాళికలు రూపొందించడం, ప్రజా సౌకర్యాల పరిరక్షణ, ఇంకుడు గుంతలు, 2027 జనాభా గణన తదితర అంశాలను ప్రజలకు వివరించారు. పారిశుధ్య విభాగం ద్వారా వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, దోమల నివారణ చర్యలు, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థ పదార్థాల నిర్వాహణా, 2026 నిబంధన ప్రకారం 4 విభాగాలుగా సెగ్రిగేషన్ ప్రక్రియ, ప్లాస్టిక్ నివారణ, డీఆర్ సీసీ, కంపోస్టు ల నిర్వహణ, తదితర విషయాల పై అవగాహన కల్పించారు. స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల యొక్క భాగస్వామ్యం పై వివరించారు. వార్డుల సభలో ప్రత్యేక కౌంటర్లు చేసి ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం హరితోత్సవంలో భాగంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు రేకుర్తి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కార్పోరేటర్లతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ప్రజల చెంతకే పాలనను తీసుకురావడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశమన్నారు. డివిజన్ల వారీగా ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి వార్డుల సభల్లో చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. డివిజన్ల పరిశుభ్రత చాలా ముఖ్యం అన్నారు. కరీంనగర్ నగరాన్ని స్వచ్ఛ నగరంగా మార్చడంలో ప్రజలు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ఉత్పత్తి అయ్యే చెత్తను 4 పద్దతిల్లో వేరు చేసి నగరపాలక సంస్థ కార్మికులకు అందించాలన్నారు. డివిజన్ల లో ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సెంటర్లను వినియోగించుకోవాలని సూచించారు. నగరంలో జరుగుతున్న పెన్షన్ మ్యాపింగ్ లో ఆన్ లైన్ ఫొటో ఐడెంటిఫికేషన్ కేవైసీ తప్పక చేయించుకోవాలని పిలుపు నిచ్చారు. డివిజన్ల లో శిథిలావస్థలో ఉన్న గృహాల ను గుర్తించి తొలగించాలన్నారు. మీ ప్రాంతాల్లో పార్కుల స్థలాలను కాపాడుకుంటూ పార్కులను అభివృద్ధి చేస్కోవాలన్నారు. డివిజన్ల వారిగా ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో నగర వ్యాప్తంగా 99 రోజుల కార్యచరణలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరిస్తేనే చేపట్టే కార్యక్రమాలపై ప్రజలకు విశ్వాసం కలుగుతుందని తెలిపారు. ప్రతి సమస్యను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీస్కెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు సుధగోని మాధవి, పర్వతం మల్లేషం, గంట శ్రీనివాస్, వాసాల రమేష్, వరాల నర్సింగ్, ఒంటెల సత్యనారాయణ, కాంతాల జగన్ రెడ్డి, అదనపు కమీషనర్ ఆయాజ్, సువార్త, డిప్యూటీ కమీషనర్లు ఖాధర్ మొహియుద్దీన్, వేణు, పలు విభాల అధికారులు, డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

## మహిళల సమస్యల పరిష్కారం కోసమే

# ఎన్.ఎఫ్.ఐ డబ్ల్యూ ఉద్యమం..

**ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ గూడెం లక్ష్మీ.**




**కరీంనగర్ అక్షిత న్యూస్:** సమాజంలో మహిళల హక్కుల పరిరక్షణ కోసం, వారి అభ్యున్నతి కోసం, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసేది భారత జాతీయ మహిళా సమాఖ్య అని ఎన్.ఎఫ్.ఐ డబ్ల్యూ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ గూడెం లక్ష్మీ అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్.ఎఫ్. ఐ. డబ్ల్యూ జెండాను లక్ష్మీ ఎగురవేశారు.ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన మహిళల చట్టాలను, హక్కులను మహిళ లోకానికి తెలియజేసేందుకు వారిలో చైతన్యాన్ని నింపడానికి, అన్యాయాలను, అత్యాచారాలను అరికట్టేందుకు భారత జాతీయ మహిళా సమాఖ్య ఆవిర్భవించిందని, 72 సంవత్సరాలుగా ఈ దేశంలో మహిళల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని ప్రధానంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం కోసం పాలక ప్రభుత్వాలపై సాధించేవరకు పోరాటాలు నిర్వహించినది మహిళా సమాఖ్య అని, ఆరుట్ల కమలాదేవి లాంటి గొప్ప,గొప్ప మహిళలు ఈ సమాఖ్య లో పనిచేశారని లక్ష్మి గుర్తు చేశారు. ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బీర్ల పద్మ, కొట్టె అంజలి మాట్లాడుతూ వంటింటికే పరిమితమైన మహిళలను చైతన్య వంతం చేసి వారిలో ధైర్యాన్ని నింపి,సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాల్లో మహిళలకు సముచిత స్థానం కావాలనీ, విద్యా,ఉద్యోగ,ఉపాధి అవకాశాల్లో కూడా ప్రాధాన్యత ఇవ్వాలని పోరాడిన సంఘం ఎన్.ఎఫ్. ఐ. డబ్ల్యూ అని, ఎక్కడ మహిళలను చిన్న చూపు చూసినా,అవహేళన చేసినా,వరకట్న వేధింపులకు గురి చేసినా,అత్యాచార ఘటనలు జరిగినా బాధితుల పక్షాన ముందుండి పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక మహిళా సమాఖ్య ఎన్. ఎఫ్. ఐ. డబ్ల్యూ అని పద్మ, అంజలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు బీర్ల పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టె అంజలి,జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి సావిత్రి,కోశాధికారి రాగుల మల్లిక, జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు ఎ.సంధ్య, జి.రజిత, బి.మున్నీ, డి.సరోజన,ఎం.పద్మ, ఎ.భాగ్య,ఎస్. శోభ,ఎన్.లక్ష్మీ,బి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి

**ఘన వ్యర్థాల నిర్వహణ నియామకాలు-2026 అమలు చేయాలి: ఎంపీడీవో కూచన ప్రకాశ్**



**రాయపర్తి అక్షిత ప్రతినిది:** బురహనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎంపీడీవో (ఎఫ్ఏసీ) కూచన ప్రకాశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ఏడు ముఖ్య అంశాలపై చర్చించారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో కూచన ప్రకాశ్ మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ నియామకాలు-2026ను గ్రామంలో తప్పనిసరిగా అమలు చేయాలని, తడి-పొడి చెత్తను వేర్వేరుగా అందించి ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీరు, జల సంరక్షణ, మొక్కల పెంపకం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, వరద నిర్వహణ తదితర అంశాలపై గ్రామ సభలో తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూదుల ఉమాదేవి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రఘునాథ్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ ని తెలంగాణ రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో " శ్రామిక శక్తి ఆవార్డు గ్రహీత" రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు టిపిసిసి లేబర్ సెల్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి , టిపిసిసి లేబర్ సెల్ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరమల్ల వీరేందర్ గౌడ్ , శ్రామిక శక్తి అవార్డు గ్రహీత"టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఏ- బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉయ్యూరు శ్రీదేవి , శ్రామిక శక్తి అవార్డు గ్రహీత" టీపీసీసీ లేబర్ సెల్ శేరిలింగంపల్లి నియోజక వర్గం అధ్యక్షులు మాదిరెడ్డి మోహన్ రెడ్డి , టిపిసిసి లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దంగుల తిరుపతి రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. మోసిన్ పటేల్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కుమార్ సాగర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు-సర్పంచ్ కుమారస్వామి



**భీమదేవరపల్లి, అక్షిత ప్రతినిధి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రం లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆ గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి హెచ్చరించారు. గ్రామంలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు. అమ్మకానికి నిలువ ఉంచిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్ షాపులు నిర్వహించ వద్దంటూ అమ్మకం దారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనిగరపు ఐలయ్య, వార్డు సభ్యులు ప్రేమలత, లలిత, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ గ్రామపంచాయతీలో గ్రామ సభ

### గ్రామ సర్పంచి కాట్రావత్ శ్రీశైలం



నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా గురువారం లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సభ:గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచి కాట్రావత్ శ్రీశైలం, అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామ సభకు మండల అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చిన పంచాయతీ దృష్టికి తీసుకువచ్చి అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కాట్రావత్తు శ్రీశైలం ,. ఉప సర్పంచ్ రేనయ్య. ఎంపీడీవో చంద్రశేఖర్. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. విద్యుత్ ఏఈ అప్పలనాయుడు. మండల విద్యాధికారి బషీర్ అహ్మద్. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అక్బర్ బాషా. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు. ఎంపీ ఓ రాముడు. ఏపీవో ఇమామ్ అలీ. పంచాయతీ కార్యదర్శి , వెలుగు సిసి చందు. అంగన్వాడి సూపర్వైజర్ గిరిజ. అంగన్వాడి టీచర్లు, సువర్ణ. చైల్డ్ హెల్ప్ లైన్ ప్రమీల. ఏఎన్ఎం జ్యోతి. మాజీ సర్పంచి అక్కమ్మ సన్నయ్య. ఆశా కార్యకర్త గ్రామ వార్డు సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వరపురం వసతి గృహములో మొక్కలు నాటిన ఎంపీవో



ఖమ్మం/అక్షిత బ్యూరో : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహము రాజేశ్వరపురం నందు మొక్కను నాటిన నేలకొండపల్లి ఎంపీఓ మన్నె శ్రీనివాస్ రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగయ్య.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాసాల నవీన్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కొండా నరేష్ వార్డ్ మెంబర్లు వసతి గృహ సంక్షేమ అధికారి అబ్దుల్ రవూఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రిని కలసిన కొండపాక మండల సర్పంచ్‌లు



కొండపాక అక్షిత ప్రతినిధి: పలు అభివృద్ధి పనులకై నిధుల కేటాయిపు కొరకు కొండపాక మండల సర్పంచ్ లు గురువారం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క నివాసంలో సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి, కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగరావు సమక్షంలో మంత్రిని కలిసి గ్రామాలలో అసంపూర్తిగా ఉన్నా పనులతో పాటు పలు అభివృద్ధి పనులకై నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ విషయం పై మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.ఈ కార్యక్రమంలో వెలకట్ట గ్రామ సర్పంచ్ మానస సురేందర్ రావు, సర్పంచ్ పావని శశిధర్ రెడ్డి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కొయ్యడ వెంకటేశం గౌడ్,బందారం సర్పంచ్ కొలుపుల గంగయ్య, పాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు పాల్గొన్నారు.

# ప్రత్యేక గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ అక్షిత బ్యూరో : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని శంకరంపేట ఆర్ మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ హాజరై గ్రామస్థులతో సమావేశమయ్యారు.

గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి , హార్టికల్చర్ అధికారి,ఇతర జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ..రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

మురికి కాలువలను శుభ్రపరచడం, పిచ్చి మొక్కలను తొలగించడం, తాగునీటి వనరులు, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచడం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్--2026ను గ్రామపంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. తడి, పొడి, శానిటరీ , ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి నిర్వహించాలని సూచించారు. గ్రీన్ బుట్టలో తడి వ్యర్థాలు, బ్లూ బుట్టలో పొడి వ్యర్థాలు, రెడ్ బుట్టలో శానిటరీ వ్యర్థాలు, నల్ల రంగు బుట్టలో ప్రత్యేక వ్యర్థాలను వేరు చేసి గ్రామపంచాయతీకి అందించాలని ప్రజలకు సూచించారు. గ్రామసభలో తాగునీటి నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (సర్ – 2026), పంటల మార్పిడి, బడిబాట కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ కోరారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు పంటల మార్పిడిని అలవాటు చేసుకొని ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో ప్రత్యేక గ్రామసభలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.

అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి, స్వచ్ఛత పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ గ్రామ సభలో గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, వ్యవసాయ అధికారి దేవకుమార్ , హార్టికల్చర్ అధికారి ప్రతాప్ సింగ్ ,సర్పంచ్ సంతోష నవీన్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ గ్లోబల్ సిటీగా మారే దిశగా అడుగులు వేస్తుంది

### ఇది తెలంగాణకే గర్వకారణం

### ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ సమావేశంలో పూర్తి హిందీ ప్రసంగంతో ఆకట్టుకున్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్




కరీంనగర్ అక్షిత బ్యూరో: కరీంనగర్ బహుత్ తేజీ సే ఏక్ గ్లోబల్ సిటీ బన్నే కీ ఓర్ బఢ్ రహా హై..యే తెలంగాణ కా గౌరవ్ హై కరీంనగర్ చాలా వేగంగా ఒక గ్లోబల్ సిటీగా మారే దిశగా అడుగులు వేస్తోంది. ఇది తెలంగాణ కే గర్వకారణం. అని నగర మేయర్ కొలగని శ్రీనివాస్ అన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం ఋషి కేష్ లో జరిగిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ 117 వ సమావేశంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పై వ్యాఖ్యలు చేశారు. జూన్ 3 , నాలుగు తేదీల్లో ఋషికేష్ జరిగిన ఆల్ ఇండియా మేయర్స్ సమావేశాల్లో పాల్గొన్న కోలగాని శ్రీనివాస్ ముందుగా సమావేశంలో పాల్గొన్న ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి , రాష్ట్ర మంత్రులు , ఎంపీలు , సహచర మేయర్లు , అధికారులందరికీ నమస్కారాలు తెలియజేసి కరీంనగర్ స్మార్ట్ సిటీ , అర్బన్ డెవలప్మెంట్ గురించి హిందీలో తన ప్రసంగాన్ని కొనసాగించి అందర్నీ ఆకట్టుకున్నారు. ముఖ్యంగా స్మార్ట్ సిటీ కా మతలబ్ సిర్ఫ్ టెక్నాలజీ నహీం, బల్కి లోగోం కీ జిందగీ కో ఆసాన్ బనానా హై.స్మార్ట్ సిటీ అంటే కేవలం సాంకేతికత మాత్రమే కాదు, ప్రజల జీవితాలను సులభతరం చేయడం.అని అన్నారు. కరీంనగర్, తెలంగాణలోని ఒక ముఖ్యమైన ,వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని, దీనిని కేంద్ర ప్రభుత్వ 'స్మార్ట్ సిటీ మిషన్' కింద ఎంపిక చేశారన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావనంతరం ప్రప్రదమంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను బిజెపి కైవసం చేసుకుంది..ఇది తెలంగాణలో నే బీజేపీకి ఒక చారిత్రక విజయం లాంటిది. అని ధన్యవాద్..జైహింద్..భారత్ మాతాకీ జై. అని మేయర్ కోలగాని శ్రీనివాస్ తన ప్రసంగాన్ని ఈ సందర్భంగా ముగించారు.

## వీఓ భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీఓ రామకృష్ణ

### రాయపూర్ కాండ్లిలో షీర్ వాల్ టెక్నాలజీతో వీఓ బిల్డింగ్ నిర్మాణం వేగవంతం ఎంపీడీఓ హర్షం...





లోకేశ్వరం,జూన్ 4 అక్షిత న్యూస్ : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలో షీర్ వాల్ టెక్నాలజీతో నిర్మాణం జరుగుతున్న వీఓ(విలేజ్ ఆర్గనైజేషన్) భవన పనులను ఎంపీడీఓ రామకృష్ణ, గురువారం పరిశీలించారు.నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి,పనుల నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ రామకృష్ణ,మాట్లాడుతూ ఆధునిక షీర్ వాల్ టెక్నాలజీతో గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన భవనాలను వేగంగా నిర్మించడం అభినందనీయమన్నారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.గ్రామ సర్పంచ్ వెంకటేష్,మాట్లాడుతూ వీఓ భవనం మహిళా సంఘాల సమావేశాలు,గ్రామాభివృద్ధి కార్యక్రమాలు,వివిధ సంక్షేమ పథకాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.నిర్మాణ పనులు నాణ్యతతో కొనసాగుతున్నాయని తెలిపారు.పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన ఎంపీడీఓ రామకృష్ణ, గ్రామాభివృద్ధికి తోడ్పడే ఇటువంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు...